



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం 08 నవంబర్ 2025


# జాతీయ గీతానికి 150 సంవత్సరాలు

## బాలికల ఉన్నత పాఠశాలలో సామూహిక గీతాలాపన.
## ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్.




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

జాతీయ గీతాన్ని మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్యఅథిదిగా పాల్గొని , విద్యార్థులతో కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి విద్యార్థి ఈ భావనను మనసులో

మిగతా 2 లో..

## అవార్డు లకు అడ్డాగా దుబ్బాక...

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి..

**దుబ్బాక మేజర్ న్యూస్**

దుబ్బాక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో డయాలసిస్ కేంద్రం 5 మార్చ్2023 లో 05 డయాలసిస్ బెడ్స్ తో ప్రారంభించడం జరిగింది, అప్పటినుండి ఇప్పటి వరకు 10,000 కేసులు డయాలసిస్ చేయడం జరిగినదని డాక్టర్ హేమ రాజ్ సింగ్ తెలిపారు. అపెక్స్ కిడ్నీ కేర్ ప్రవేట్ లిమిటెడ్ ముంబై వారు దుబ్బాక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో డయాలసిస్ సేవలను గుర్తించి



మిగతా 2 లో..

## మునిదేవునిపల్లి, కోనాపూర్ సర్వేల్లో పరిశీలన

### సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందన



**కొండాపూర్ మేజర్ న్యూస్**

అసైన్మెంట్ భూముల నుండి ప్రైవేట్ వెంచర్లకు ప్రధాన రహదారులు ఆక్రమిస్తూ వెంచర్లు నిర్మిస్తున్నారన్న సూర్య దినపత్రికలో మంగళవారం (4వ తేదీ) ప్రచురితమైన ప్రత్యేక కథనానికి అధికారులు తక్షణం స్పందించారు. శుక్రవారం తహసీల్దార్ అశోక్, ఆర్ఐ రాజుతో కలిసి మునిదేవునిపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 92 (మునిదేవనిపల్లి), 180 (కోనాపూర్) ప్రాంతాల్లో క్షేత్ర పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ, “ప్రభుత్వ భూములను ఎవరైనా అక్రమంగా ఆక్రమించి, నిబంధనలకు విరుద్ధంగా లేఔట్లు కు రోడ్లు వేసినట్లయితే చర్యలు తప్పవు. ప్రతి సర్వే నంబరును జాగ్రత్తగా పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం” అని స్పష్టం చేశారు. సూర్య దినపత్రికలో వెలుగుచూసిన


అనుమతులేకుండా లేఅవుట్లు

అసైన్మెంట్ భూముల్లో రోడ్లు

ప్రభుత్వ ఆదాయానికి కోట్లు నష్టం

మిగతా 2 లో..

## చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించక బావిలో వేస్తున్న వైనం...

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో సేంద్రియ ఎరువుల తయారీ లక్ష్యంతో నిర్మించిన డంపింగ్ యార్డ్ నిరుపయోగంగా మారింది. గ్రామంలో డంపింగ్ యార్డ్ ఉన్నప్పటికీ, చెత్తను మాత్రం రాంపూర్ గ్రామానికి వెళ్లే దారిలో ఉన్నటువంటి బావిలో బహిరంగంగా వేస్తున్నారు. ఈ బావి మూలమలుపు

మిగతా 2 లో..

## అనుమతులు లేని ఇసుక టిప్పర్ పట్టివేత...

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ ను పట్టుకొని ఠాణాకు తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు...మెదక్ వైపు నుంచి పాపన్నపేట వైపు ఎలాంటి అనుమతులు లేకుండా టిప్పర్ ఇసుక రవాణా చేస్తుందని నమ్మదగిన సమాచారం రావడంతో గురువారం రాత్రి సిబ్బందితో కలిసి వెళ్లి కుర్తివాడ గ్రామ శివారులో టిప్పర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జాతీయ గీతానికి 150 సంవత్సరాలు

(మొదటి పేజీ తరువాయి..)

నిలుపుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజూ పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావాలు మరింత బలపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు ఈ గీతం ద్వారా దేశసేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. కార్యక్రమంలో డీఈఓ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .



## అవార్డు లకు అడ్డాగా దుబ్బాక... ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి..

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ రాష్ట్రములోని మొత్తం డయాలసిస్ సెంటర్లలో మన దుబ్బాక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ మొదటి స్థానములో బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు 2024 లో ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు మల్లి రెండవసారి 2025 లో రావడం జరిగిందన్నారు..దీనికి కృషి చేసిన ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా,హేమరాజ్ సింగ్ డయాలసిస్ ఇంచార్జి శేఖర్ డయాలసిస్ సిబ్బంది-సురేష్ స్వామి మానస వివేక్ రమేష్ హాస్పిటల్ సిబ్బంది ఎంతో కృషి చేయటం జరిగిందని తెలిపారు.




## మునిదేవునిపల్లి, కోనాపూర్ సర్వేల్లో పరిశీలన

(మొదటి పేజీ తరువాయి..)

కథనానికి స్పందిస్తూ చర్యలు చేపట్టినందుకు ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూముల రక్షణలో భాగంగా ఈ చర్యలు మరింత వేగంగా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

సూర్య దినపత్రిక ప్రభుత్వ ఆస్తులను కాపాడే దిశగా ప్రజా ప్రయోజన సమస్యలను వెలుగులోకి తెచ్చి సమాజ ప్రయోజనానికి కృషి చేస్తున్నందుకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించక బావిలో వేస్తున్న వైనం...

(మొదటి పేజీ తరువాయి..)



వద్ద మారింది.అలాగే నిత్యం రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు ప్రమాదకరంగా మారిన బావిని చూసి భయాందోళన గురవుతున్నారు. ఆ బావిలోనే చెత్తాచెదారం వెయ్యడంతో ప్రయాణికులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన డంపింగ్ యార్డ్‌ను వినియోగించుకోకుండా, ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఆ బావి పూడ్చివేసేలా చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ పరిశుద్ధ కార్మికులు వేస్తున్నటువంటి చెత్తాచెదారని డంపింగ్ యార్డ్ తరలించాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుచున్నారు.

## కోతుల బెడద నుండి విముక్తి

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో రోజురోజుకు కోతుల బెడద తీవ్రత ఎక్కువ అవుతుందని గ్రామస్తులు ఆందోళన చెందారు. దీంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజా మహేందర్ తన సొంత ఖర్చులతో కోతులను పట్టించే వారిని తీసుకువచ్చి కోతులను పట్టించడం జరుగుతుంది. గతంలో కూడా గ్రామంలో కోతుల తీవ్రత ఎక్కువ ఉండటంతో ఆయన సొంత డబ్బులతోనే పట్టించాడు. అదే స్ఫూర్తితో గ్రామంలో గ్రామస్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలనే ఉద్దేశంతోనే మళ్లీ ఆయనే ముందుకొచ్చి కోతులను పట్టించి కోతుల నుండి విముక్తి కల్పించారు.దీంతో గ్రామస్తులు పంజా మహేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. పట్టుకున్నటువంటి కోతులను అడవులలో వదిలిపెడతామని తెలిపారు.

## సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పారిశుద్ధ్య సమస్యపై కలెక్టర్ ఆగ్రహం.





# తీరిన రోడ్డు చింత...!

**బీటీ రోడ్డుపై గుంతలు..**
**పూడ్చిన ఎస్ఐ సుజిత్, కాంగ్రెస్ నేత కొత్తపల్లి భాస్కర్ రెడ్డి**
**హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు, ఆయా గ్రామాల ప్రజలు**




**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**

వామ్మో ఆ రోడ్డా.., ఆ రోడ్డు అంటేనే ప్రయాణికులు జంకుతుండేది.. అది ఎందుకో తెలుసా.. గుంత రోడ్డు కాబట్టి.. ఆ రోడ్డే.. గంగ్వార్ నుంచి అల్లాదుర్గం వరకు వెళ్లే ఆ రోడ్డు. ఆ రోడ్డు చింత.. కొంతతీరింది.. అది ఎట్ల అంటారా.. అది నిజమానండి.. రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి తే కొంతైనా తీరినట్లే కదా.. అదే చేయించారు... హద్నూర్ ఎస్ఐ సుజిత్, కాంగ్రెస్ నేత కొత్తపల్లి భాస్కర్ రెడ్డిలు. కాగా అల్లాదుర్గం -మెటల్‌కుంట ఆర్ అండ్ బి బీటీ రోడ్డుపై, జహీరాబాద్ నుంచి బీదర్ వైపు వెళ్లే



రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో వర్షం పడితే చాలు.. అవి చెరువులా కనిపిస్తున్నాయి. వాహనదారులకు ఎంత లోతు ఉందో తెలియడం పరిస్థితి ... ఈ రోడ్డుపై ఎక్కడ ఏ గుంత గుంత ఉందో.. ఎటు స్టీరింగ్ తిప్పాలో అర్థం కాని గుంతలు ఉన్నాయి. ఈ రోడ్డుపై వెళ్తుంటేనే ఇదేం రోడ్డు.. దీన్ని పట్టించుకునే నాథుడే లేడని పలువురు ప్రయాణికులు అనే వారు.. కాని ఇప్పుడు గుంతల రోడ్డు కాస్త.. సాఫ్ రోడ్డుగా మారింది. దీంతో ఈ రోడ్డు గుండా వెళ్తున్న ప్రయాణికులు హమ్మయ్యా.. ఇప్పుడు కొంత నయమైంది లే.. ఈ గుంతలు పూడ్చం వల్ల అంటూ పలువురు ప్రయాణికులు వారు చేసి పనితీరు పట్ల అభినందిస్తూ.. హర్షం వ్యక్తం చేస్తున్నారు.

***ప్రయాణికులు జాగ్రత్తగా వెళ్లండి..***

**కాంగ్రెస్ నేత కొత్తపల్లి భాస్కర్ రెడ్డి**

ఈ రోడ్డుపై గతంలో ఎంతో మందికి గాయాలయ్యాయి.



అందుకు ఈ రోడ్డుగుండా వెళ్లాలంటేనే అరి చేతిలో ప్రాణాలు పెట్టుకొని వెళ్లేవారు. కాని ఈ రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చడంతో ప్రయాణికులు కొంతవరకు ఇబ్బందులు లేకుండా వెళ్లేందుకు వెసులు బాటు కలిగినట్లైంది. అందుకుప్రయాణికులు తమతమ గమ్యాస్థానాలను చేరుకునే వరకు జాగ్రత్తగా వెళ్లాలని వాహనదారులను కోరారు. ఈ విషయాన్ని ప్రతి వాహనదారుడు గమనించి వెళ్లాలన్నారు.

# జాతీయ గీతానికి 150 సంవత్సరాలు

## ముఖ్య అతిథిలుగా పాల్గొన్న మండలాల అధికారులు, విద్యార్థులు



**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

జాతీయ గీతాన్ని మహాకవి బంకిన్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం జహీరాబాద్ పట్టణం, న్యాల్కల్, ఝరాసంగం, మొగుడంపల్లి, కోహీర్, జహీరాబాద్ మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒక్కటే అని గర్వంగా చెబుతుందని, ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి విద్యార్థి ఈ భావనను మనసులో నిలుపుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజూ పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావాలు మరింత బలపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ గీతం ద్వారా దేశసేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెళ్లి వేడుకలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి నియోజక వర్గం, సదాశివపేట పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ నందు జరిగిన శ్రీమతి. శ్రీ. జైరామ్ భారతి లక్ష్మణ్ బాబుగార్ల కుమార్తె వర్ష – అనికేత్ ల వివాహ వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో, ఆనందంగా అట్టహాసాల తో సాంప్రదాయ పద్ధతిలో పెళ్లి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో సదాశివపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పృథ్వీరాజ్, శ్రీనివాస్, జగదీష్, శ్రీశైలం బండిరాజు, తాలెల్మ రాము, బండి రాజు, రాగం అనిల్, పరమేష్, సోమ శంకర్, మొదలగు వారు పాల్గొన్నారు.

## పల్లె పల్లెలో పాడిన ( వందేమాతరం గీతం )



**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలోని ప్రతి గ్రామములో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో( వందేమాతరం) గీతం ఆలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. దేశభక్తుడు, స్వాతంత్ర సమరయోధుడు (బంకించంద్ర చటర్జీ )రచించిన ఈ గేయానికి నేటితో 150 సం,, పూర్తయిన సందర్భంగా! దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించడం విశేషం. స్వాతంత్ర సమరంలో, ఈ గేయం ప్రజలను చైతన్యవంతులను చేసి, యావత్ భారతావనిని వందేమాతరం, వందేమాతరం, అనిపించి, బ్రిటిష్ వారిని అదరగొట్టింది. తాను పుట్టిన జన్మబూమిని మించిన భూమి లేదు .ప్రతి మనిషి దేశభక్తి కలిగి ఉండాలని ఆశిద్దాం. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ అధికారులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రేషన్ బియ్యం బస్తాలు పంపిణీ.

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కంజమల్ పూర్ గ్రామంలో శుక్రవారం నాడు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం ఒకే కుటుంబంలో ఎంతమంది లబ్ధిదారులు ఉంటే అంత మందికి 6 కేజీల బియ్యం పంపిణీ చేస్తుంది. అదేవిధంగా సంచులు సైతం 6 కేజీల బియ్యానికి సరిపడే విధంగా తయారు చేసినారు .ఈసారి ఇంటి నుండి సంచులు తీసుకపోవలసిన అవసరం లేదు.అందరికీ సన్నబియ్యం ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం అని బస్తా పై రాసి ఉంది . ఈయొక్క కార్యక్రమంలో డీలర్ నలిన్ కుమార్ వల్లూరి తుకారం మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ మక్సూద్ నవీన్ ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు

**రాయికోడ్ ,సూర్య మేజర్ న్యూస్**

వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు మండల కేంద్రమైన రాయికోడ్ లోని ప్రాథమిక పాఠశాల రాయికోడ్ లో ఉదయం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మండల ఎంఈఓ మానయ్య ఆధ్వర్యంలో సిబ్బంది మరియు పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలాపన చేస్తూ దేశప్రేమ, ఐక్యతా భావాలను ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మనయ్య మాట్లాడుతూ, వందేమాతరం దేశ గౌరవానికి ప్రతీక. ఇది మన స్వాతంత్ర్యోద్యమానికి ప్రేరణగా నిలిచింది. ప్రజలందరూ దేశభక్తి విలువలను స్మరించుకోవాలి,కార్యాలయ సిబ్బంది దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈయొక్క కార్యక్రమంలో ఎంఈఓ మానయ్య ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**పుల్కల్ మేజర్ న్యూస్**

మండల పరిధిలోని పరిధిలోని ఇసోజిపేట గ్రామంలో శుక్రవారం నాడు డి.సి.ఎం.ఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఇసోజి పేట మాజీ ఎంపీటీసీ నాయకుని రవికుమార్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ గ్రేడ్%ూ% ధాన్యానికి రూ. 2,389, బీ–గ్రేడ్కు రూ. 2,369 చొప్పున ధర ఉన్నట్లు తెలిపారు. సన్నవాడ్లకు క్వింటాలుకు 500 బోనస్ వస్తుందని తూకం వేసిన వారం రోజుల్లో రైతు ఖాతాలో డబ్బులు అకౌంట్లో పడతాయని ఆయన అన్నారు అంతేకాకుండా సెంటర్ నిర్వాహకులు ఎవరి స్వార్థం కోసం కాకుండా తన వంతు పని తను చేసుకోవాలని అందుకే అందరి రైతులను కలుపుకొని పోవడమే ముఖ్య ఉద్దేశమని రైతులను ఇబ్బందులు పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చర్ల దశరథ్ రెడ్డి.మాజీ ఎంపిటిసి నాయకుని రవికుమార్ సుఖేందర్ రెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు శివనుల్లా గణపతి. దూదేకుల షాన్ పాషా. నారాయణ మంగలి రాజు. నీరుడు కృష్ణ. నాయకుని మధుసూదన్ చర్ల మేఘారెడ్డి గౌండ్ల కిషన్ గౌడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రాజంపేట నుండి ఈద్గా వరకు సి సి రోడ్ నిర్మాణం,



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల సంగారెడ్డి ఫిల్టర్ బెడ్ వద్ద జగ్గారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట %ఇ% రోడ్ నుండి ఫిల్టర్ బెడ్ మీదుగా ఈద్గా రోడ్ పూర్తిగా చెడిపోయింద నీ, వర్షాలు వస్తె బురదమయంగా మారి నడవటానికి వీలు లేకుండా మారిందని స్థానికులు జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా ఫిల్టర్ బెడ్ లో వాచ్మెన్ రూం లేదని , సిసి లేక ఇబ్బందులు పడుతున్నామని ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్ సిబ్బంది జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఆ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారుల సూచించారు. ఈ ప్రతిపాదనల పై టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల , జగ్గారెడ్డి వినతి మేరకు %ఎవీణూ% అధికారులు 2 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగింది.

# వందేమాతరం గేయానికి 150 ఏళ్లు

## దేశభక్తి స్ఫూర్తితో తహసీల్దార్ కార్యాలయంలో వేడుకలు

## తహసీల్దార్ అశోక్ నేతృత్వంలో కార్యాలయ సిబ్బంది దేశభక్తి గీతాలాపన

**కొండాపూర్ మేజర్ న్యూస్**

వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.తహసీల్దార్ అశోక్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది దేశభక్తి గీతాలాపన చేస్తూ దేశప్రేమ, ఐక్యతా భావాలను ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ,"వందేమాతరం దేశ గౌరవానికి ప్రతీక. ఇది మన స్వాతంత్ర్యోద్యమానికి ప్రేరణగా నిలిచింది. ప్రజలందరూ దేశభక్తి విలువలను స్మరించుకోవాలి," అన్నారు.కార్యాలయ సిబ్బంది దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



## మాజీ ప్రజా ప్రతినిధులతో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్'కు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్'లతో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకి వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ తోనే జూబ్లీహిల్స్ మరింత అభివృద్ధి సాధిస్తుందని, చేయి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ నాయకులు సంపత్ రెడ్డి, వెంకటయ్య, మాజీ వార్డు మెంబర్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# శతాబ్దిన్నర వందేమాతరం...

# భారత తల్లి గౌరవ గీత పంతా...

**బంకించంద్ర కలానికి 150 సంవత్సరాల వందనం..**
**వందేమాతరం శతాబ్ది విభవం...**



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణంలో కమిషనర్ జ్యోతి రెడ్డి ఆదేశాల మేరకు బంకించంద్ర చటర్జీ రచించిన భారత జాతీయ గేయం వందేమాతరం సాంస్కృతిక గీతం నేటితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జాతీయ గేయం వందేమాతరం ఆలాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ... అక్షరాల్లో అగ్నిపర్వతం బంకించంద్ర, జాతికి జ్ఞాన జ్యోతి వెలిగించిన మహర్షి, అని ఆమె తెలిపారు.భారతీయుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన రచయిత, స్వాతంత్ర ఉద్యమానికి వచన వీరుడైన బంకిం, జ్ఞానం జాతి గౌరవం కల్పిన మహాకవి స్మారక శతాబ్ది గౌరవాలు,వందేమాతరం రూపంలో శాశ్వత ఉద్యమ గీతం అందించిన మహానీయుడు అని ఆమె తెలిపారు.

# సర్వీస్ రోడ్లో నిర్లక్ష్యంతో టిప్పర్

# డి... స్కూటీ రైడర్ కు గాయాలు...

**ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందిన సురేష్...**
**ఓవర్ లోడ్లతో టిప్పర్ల హల్చల్...**
**కళ్లెం వేస్తున్న ఆర్టీవో అధికారులు...**



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు మండల పరిధిలోని పోచారం సర్వీస్ రోడ్లో గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది..చిట్కుల్ గ్రామం కు చెందిన సురేష్ (27) స్కూటీపై వెళ్తుండగా టిప్పర్ ఓవర్ స్పీడ్ తో వచ్చి స్కూటీని ఢీకొట్టడంతో సురేష్ తీవ్రంగా గాయపడ్డాడు.

వెంటనే స్థానికుల సహాయంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం... ఓవర్ లోడ్ లతో వాహనదారులను భయపెట్టిస్తున్న టిప్పర్లు. హైవేలు ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్లపై బెడదగా మారుతున్న భారీ వాహనాలు, ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహం ఇంకో ప్రమాదం ఎప్పుడు అనే భయంతో బిక్కుబిక్కుమని ప్రయాణం చేస్తూ బెంబేలు చెందుతున్నాం అని తెలిపారు.పిల్లలు బైక్ రైడర్లు కార్ డ్రైవర్లకు ప్రాణ భయం ఉంటుంది కావున తక్షణమే అధికారులు పట్టించుకోవాలని వేడుకుంటున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# బీటీ రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలి

## సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి....



**మద్దూర్/మేజర్ న్యూస్....**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామం నుండి ఉప్పరోనిగడ్డ గ్రామానికి వెళ్లే బిటి రోడ్డు, వల్లంపట్ల గ్రామం నుండి కూటిగల్ గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు తో పాటు మండలంలో ఆయా గ్రామాలలో ధ్వంసమైన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వల్లంపట్ల గ్రామంలోని ఉప్పరోని గడ్డ గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు గత పది సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు ధ్వంసం అయిందని అన్నారు. పది సంవత్సరాలుగా గ్రామపంచాయతీ పాలకవర్గం తాత్కాలిక మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణం కోసం 92 లక్షలు నిధులు మంజూరు చేయగా రెండు సంవత్సరాలుగా అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ కాలయాపన చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి పనులు చేసుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ గ్రామం నుండి జనగామ కు ఇతర ప్రాంతాలకు నిత్యం వాహనదారులు ప్రయాణిస్తుంటారని తెలిపారు. రోడ్డు తెగిపోవడంతో ప్రయాణికులకు రైతులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వేల్పుల విజయ్ కుమార్, రైతులు వేల్పుల రాజు యాదవ్, కర్నె మనోహర్, గంపల ప్రభాకర్ రెడ్డి, ఇప్పకాయల శ్రీకాంత్, తుమ్మలపల్లి శ్రీకాంత్, బబ్లు, మార్క రాజశేఖర్, బోడపట్ల నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా ఉన్న రోడ్ల, మరమ్మత్తులు చేపిస్తున్న...బి అర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు

**దుబ్బాక మేజర్ న్యూస్:..**

. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చర్వాపూర్ రోడ్ చాలా కాలంగా అధ్వానంగా మారి గుంతల మైయంతో మారిపోయింది. ఈ కారణంగా వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై ప్రయాణించే వాహనాలు తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ పరిస్థితిని గమనించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ టీమ్ కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టారు. గుంతలు నింపి రోడ్డుపై కాంక్రీట్ వేయించడం ద్వారా ప్రయాణికులకు సౌకర్యం కల్పించారు. స్థానిక ప్రజలు ఈ చర్యను అభినందిస్తూ రోడ్ల సంరక్షణలో ప్రభుత్వం మరింత శ్రద్ధ వహించాలని కోరుతున్నారు.



## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృత్యువాత......

**మద్దూర్/మేజర్ న్యూస్.....**



విద్యుత్ షాక్ కు గురై పాడి గేదె మృత్యువాత పాడిన సంఘటన దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గొర్ల మల్లయ్య అనే రైతు యొక్క వ్యవసాయ బావి వద్ద ఎల్ టి లైన్ విద్యుత్ తీగలు తెగి పాడి గేదె మీద పడడంతో పాడి గేదె మృత్యువాత పడినట్లు తెలిపారు. విద్యుత్ ప్రమాదానికి గురై సుమారు లక్ష రూపాయలు విలువ చేసే పాడి గేదే మృత్యువాత పడినట్లు బాధిత రైతు వాపోయాడు. దీంతో తమ కుటుంబానికి తీవ్ర నష్టం వాటిలిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన తమకు ప్రభుత్వం నష్టపరిహారం ఆదుకోవాలని రైతు ప్రభుత్వాన్ని కోరారు.

## గ్రామ పంచాయితీలో వందేమాతర గేయ ఆలాపన

చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో దేశ స్వతంత్ర ఉద్యమాన్ని తార స్థాయి కి చేర్చిన వందేమాతర గీతనికి 150 సంవత్సరలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా కడవేరుగు గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక వందేమాతర గేయ ఆలాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ,గ్రామ పంచాయతీ సెక్రెటరీ వీరబాబు,కారోబార్ బిక్షపతి, భారతీయ జనతా పార్టీ నాయకులు మడికొండ శ్రీనివాసరావు, బయ్యారపు యాదగిరి గౌడ్, అనంతుల సాయి రమేష్, అంగన్వాడి టీచర్లతో పాటు, ఆశా వర్కర్స్, పారిశుద్ధ కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## యావత్ భారతాన్ని ఏకం చేసిన వందేమాతరం -చంద్రశేఖర్ , జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు )



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

యావత్ భారత జాతిని ఏకం చేసి, భారతీయులందరిలో స్వాతంత్ర్య స్పూర్తిని రగిలించిన గీతం "వందేమాతరం" అని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు.వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం సంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ‚ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం చారిత్రాత్మక ప్రాధాన్యం సంతరించుకుందని, అది భారతీయులందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య సమరానికి ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సామూహిక గీతాలాపన కార్యక్రమం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఎయిడెడ్ మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఒకేసారి నిర్వహించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## బీహార్ కు చెందిన 50 కుటుంబాల పిల్లలను బడిలో చేర్పించిన ఎంఈఓ

**పుల్కల్ మేజర్ న్యూస్**

మండల పరిధిలోని ఎస్ ఇటిక్యాల గ్రామ శివారులో ఉన్న ఎమ్మెస్ ఇండస్ట్రీస్ కర్మాగారంలో బీహార్ రాష్ట్రానికి చెందిన 50 కుటుంబాలు పనిచేయుచున్నాయి వారి పిల్లలను చదివించలేక అక్కడే ఉండడంతో ఎంఈఓ శంకర్ దృష్టికి సమాచారం రావడంతో అతను బీహార్ రాష్ట్ర కార్మికుల కుటుంబీకులతో మాట్లాడి ఎమ్మెస్ కర్మాగారం యాజమాన్యంతో మాట్లాడి దాదాపు 50 కుటుంబీకుల ఐదు నుండి 14 సంవత్సరాల పిల్లలను ఎస్ ఇటిక్యాల యుపిఎస్ పాఠశాలలో అడ్మిషన్ చేయించడం జరిగినదని అలాగే బీహార్ రాష్ట్ర భాష వచ్చే ఇద్దరు వాలంటీర్లను నియామకం చేయడం జరిగిందని పిల్లలకు మధ్యాహ్న భోజనం పథకం కూడా వర్తింపజేయడం జరిగిందని ఎంఈఓ శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల యుపిఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, స్పెషల్ టీచర్ రవీందర్, మరియు వాలంటర్ పాల్గొన్నారు.



# వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా...

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ..

**దుబ్బాక మేజర్ న్యూస్:..**

మండల పరిధిలోని పోతారెడ్డి పేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులతో పాటు కలిసి వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో ఈ గేయం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చి సామాన్యులను సమరయోధులుగా మార్చింది అని అన్నారు. ఈ గేయాన్ని బంకించంద్ర చటర్జీ 1875 నవంబర్ 7న రచించారు అని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు చంద్ర సాగర్ కాకి కొండల్ సాయి ఎర్రోళ్ల రాజు దయాకర్ మల్లేశం యాదగిరి మురళి కాస కృష్ణ,జీవన్ రెడ్డి ప్రవీణ్ అంజి జంగం నాగరాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు గ్రామస్తులు ఇతరులు ఉన్నారు.



# సన్న బియ్యం పంపిణీ

**కొండాపూర్ మేజర్ న్యూస్**



మండల పరిధిలోని రేషన్ షాపులపై తహసీల్దార్ అశోక్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తొగర్‌పల్లి, గుంతపల్లి గ్రామాల్లో శుక్రవారం రేషన్ దుకాణాలను సందర్శించి రికార్డులు, సరుకుల నిల్వలు, సరఫరా విధానాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ లోగోతో కూడిన బ్యాగుల్లో సన్నబియ్యం, లబ్ధిదారులకు అందజేశారు తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ,"ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం, అర్హులైన లబ్ధిదారులందరికీ పారదర్శకంగా అందాలి. ప్రతి రేషన్ డీలర్ సమయానికి షాప్ తెరిచి వినియోగదారులకు అందుబాటులో ఉండాలి. రికార్డులు సక్రమంగా ఉంచాలి," అని సూచించారు."ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు, డీలర్లు కృషి చేయాలని తెలిపారు

# టైలరింగ్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన.. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్

**దుబ్బాక / అక్బరు పేట-భూంపల్లి మేజర్ న్యూస్:..**




మండల కేంద్రంలోని భూంపల్లి గ్రామంలో ఎర్త్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పరచినటువంటి టైలరింగ్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని చైర్మన్ వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు రాణించాలి అని అన్నారు. ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పనులను బాగా నేర్చుకోవాలి అని అలాగే నలుగురికి శిక్షణ నేర్పించే విధంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య తో పాటు అబ్బుల బాలగౌడ్, పర్స స్వామి,బక్కి కొండల్,నవీన్,ఎర్త్ ఫౌండేషన్ వారు,గ్రామస్తులు,ఇతరులు ఉన్నారు.



# పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

**దుబ్బాక / అక్బర్ పేట-భూంపల్లి మేజర్ న్యూస్:..**



మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో ముదిరాజ్ సంఘం సభ్యుల ఆహ్వాన మేరకు పెద్దమ్మ పెద్దిరాజుల ప్రథమ వార్షికోత్సవనీకి విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి కి ముదిరాజ్ సంఘం సభ్యులు శాలువాతో సత్క రము చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాతూరి వెంకటస్వామి గౌడ్ మండల ఫిషర్మెన్ అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్ ముత్యాలు తాజా మాజీ సర్పంచ్ అనసూయ ప్రతాప్,భూంపల్లి తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాలా గౌడ్ కూడవెల్లి ఆలయ కమిటీ డైరెక్టర్ వేల్పుల యాదయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమ్రావు, బాల్తే వెంకటేశం కడవేర్గు రవీందర్, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, రమేష్, స్వామి బాలనర్సు తదితరులు పాల్గొన్నారు.



# వంగపల్లి గ్రామాన్ని సందర్శించిన అడిషనల్ డి ఆర్ డి ఓ.....

**మద్దూరు/మేజర్ న్యూస్.....**

మద్దూరు మండలంలోని వంగపల్లి గ్రామాన్ని జిల్లా అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాస్ గౌడ్ ఎంపీడీవో సోమిశెట్టి రామ్మోహన్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఈ కేవైసీ చేస్తున్న విధానాన్ని పరిశీలించినట్లు తెలిపారు. మొత్తం 5854 ఈ కేవైసీ లు చేయవలసి ఉండగా 54 89 పూర్తి చేసినట్లు ఇంకా 365 ఈ కేవైసీ లు పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న కూలీలవి ఈ కేవైసీ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. 2026 -27 సంవత్సరంనకు ఉపాధి హామీ పనుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలని ఏపీవోకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మంజుల రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు కిరణ్, మాధవ్ జాదవ్, టి ఏ లు శ్రీనివాస్, దేవేందర్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి జైలు శిక్ష.....

**మద్దూర్/ మేజర్ న్యూస్.....**

మద్దూర్ మండల పరిధిలో మద్దూర్ పోలీసులు శుక్రవారం వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా బసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన తీగల సిద్దులు అనే వ్యక్తి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినట్లు మద్దూరు ఏఎస్ఐ సదాశివరావు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సదాశివరావు మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తిని చేర్యాల మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా అతనికి మూడు రోజులు జైలు శిక్ష ఖరారు చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చటారీత్యా నేరమని మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన సూచించారు.

# చెకుముకి పాఠశాల స్థాయి పరీక్షలు

**మేజర్ న్యూస్, నంగునూరు:-**



జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నంగునూరు మండల పరిధిలోని వివిధ ఉన్నత పాఠశాలలో చెకుముకి టాలెంట్ టెస్ట్ పాఠశాల స్థాయి పరీక్షలు నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో 8,9,10 వ తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఆయా తరగతుల్లో విజేతలుగా నిలిచిన వారు మండల స్థాయి పోటీలకు గ్రూపు గా హాజరు కానున్నారు. ప్రథమ శ్రేణి లో నిలిచిన విద్యార్థులను అభినందించారు.

# ఘనంగా వందేమాతర గేయం...

## వందేమాతరం గేయం 150 ఏళ్ల సంబరాలు...
## విద్యార్థులకు చరిత్ర వివరించిన...
## దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్...



**దుబ్బాక / అక్బర్‌పేట భూంపల్లి మేజర్ న్యూస్:..**

మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో వందేమాతరం జాతీయ గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొని దేశభక్తి ఉత్సాహంతో వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ వందేమాతరం గేయం భారత స్వాతంత్ర్య సంగ్రామానికి చిహ్నంగా నిలిచింది. ఆ గేయం దేశమంతటా భారతమాత పట్ల భక్తి, ఐక్యత త్యాగ భావనలను కలిగించింది అన్నారు. ఆయన విద్యార్థులకు వందేమాతరం గేయం చరిత్రను వివరిస్తూ 1875లో బంకిమ్ చంద్ర చటర్జీ వందేమాతరం గేయాన్ని రచించారు. 1882లో ఆనందమఠ్ నవలలో ప్రచురించారు. 1896లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ గేయాన్ని మహాత్మా గాంధీ ఆధ్వర్యంలో మొదటిసారిగా గానం చేశారు. 1950 జనవరి 24న పార్లమెంటులో జాతీయ గేయంగా ఆమోదించి, జనవరి 26 నుంచి అధికారికంగా అమల్లోకి తెచ్చారని వివరించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. దేశభక్తి నినాదాలతో తాళ్లపల్లి గ్రామం మారుమోగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అమరేష్, పాఠశాల టీచర్ పద్మ, కూడ వెల్లి దేవస్థానం డైరెక్టర్ వెలుపుల యాదగిరి ముదిరాజ్ అంగన్వాడి టీచర్ వెంకటలక్ష్మి, ఆశ వర్కర్ కవిత ఫీల్డ్ అసిస్టెంట్ గోపరి స్వామి గోపరి రమేష్ కందుకూరి బాలరాజు గౌడ్ గడ్డం యాదగిరి వెలుపుల కనకరాజు బోడోల్ల కుమార్ వేల్పుల ఎల్లం, మంగమొళ్ళ మంజుల, పొట్టెల ఎల్లవ్వ, చౌదర్పల్లి లావణ్య తదితరులు పాల్గొన్నారు.గా

# తాళ్ళపల్లి గ్రామ రైతుల సమస్యకు పరిష్కారం కలిపిస్థా...

**దుబ్బాక / అక్షరు పేట-భూంపల్లి మేజర్ న్యూస్...**



మండల పరిధిలోనిాళ్లపల్లి గ్రామ రైతులు వరి ధాన్యం విక్రయం కొరకు రోడ్డు సమస్య పట్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అని చైర్మన్ వెంకటయ్య దృష్టి కి తీసుకు రాగా చైర్మన్ వెంకటయ్య స్పందించి శుక్రవారం రోజున సంబంధిత అధికారులను పిలిచి రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించారు. అలాగే రోడ్డు పనులను తక్షణం ప్రారంభించి పనులను పూర్తి చేసి రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతరెడ్డి లో గల విద్యార్థులకు మౌలిక వసతులు నీటి సదుపాయాల సమస్యల పట్ల పనులను త్వరగ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య ఏఈ రిజ్వాన్ సంబంధిత అధికారులతో పాటు గ్రామ నాయకులు టేకులపల్లి మల్లారెడ్డి మాజీ సర్పంచ్ గౌడుగుపల్లి లక్ష్మి ఎల్లయ్య, బొడోళ్ళ దేవరాజు టేకులపల్లి జైపాల్ రెడ్డి వేల్పుల నర్సింలు గోపరి చిన్న నర్సింలు గోపరి బాలయ్య, పెద్దోళ్ల సిద్దయ్య,వేల్పుల నర్సింలు ఎంకమొల్ల ఎల్లయ్య, సందిల రాజం గోద దేవయ్య గోద గంగయ్య, బొమ్మరపు ఎల్లం గ్రామ ప్రజలు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు

## కడవేరుగు రోడ్డుకు మరమ్మతులు చేయరు..?
## - సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్



**చేర్యాల మేజర్ న్యూస్ .....**

చేర్యాల : సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని కడవేరుగు-నాగపురి రహదారి కోతలకు గురై ప్రమాదాలకు నిలయంగా మారిందని అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. శుక్రవారం కోతకు గురైన రోడ్డును సిపిఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేర్యాల పట్టణ కేంద్రం నుండి కడవేర్గు-నాగపురి గ్రామానికి వెళ్లే రహదారి ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా రహదారి పూర్తిగా గుంతల మయంగా మారడంతో నిత్యం రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు ఇబ్బంది కరంగా మారింది. రోడ్డు ఇరువైపులా, మధ్య భాగంలో గుంతలు ఏర్పడి నీరు నిండిపోవడంతో వాహనదారులు గుంతలో పడి ప్రమాదాలకు గురై ఎంతో మందికి గాయాలైన సంఘటనలు నెలకొన్నాయి. ప్రయాణం చేయాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తుందని వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. వర్షాల కారణంగా రహదారి కోతకు గురవడంతో రాత్రి వేళల్లో ఆదమరిస్తే అంతే అని వాహనదారులు బెంబేలు పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ అధికారులు స్పందించి గుంతలమయమైన రహదారికి మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, వలబోజు నర్సింహా చారి, నంగి కరుణాకర్, నర్సిరెడ్డి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు:



**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**

వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల కేంద్రమైన కొల్చారంలో కస్తూరిబా గాంధీ విద్యాలయంలో వందేమాతరం గేయం ఘనంగా ఆలపించారు ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ చారి స్థానిక ఎస్సై తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు వందేమాతరం గేయం పశ్చిమబెంగాల్లో పుట్టిందని ఈ గేయం ద్వారా అందరూ మంచి స్ఫూర్తిని పొందారని ఇప్పుడు ఎప్పుడు చిరకాలం వరకు వందేమాతరం గేమ్ అందరి మదిలో ఉండిపోతుందని వక్తలు అన్నారు కస్తూరిబా గురుకుల విద్యాలయంలో విద్యార్థులందరూ కలిసి వందేమాతర గేయాన్ని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో

# పారిశుద్ధ్య సమస్యపై కలెక్టర్ ఆగ్రహం

**పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి ని సస్పెన్షన్ చేయాలని ఆదేశం.**
**పదవ తరగతి ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి.**
**ఎఫ్ ఆర్ ఎస్ ను సక్రమంగా వినియోగించాలి.**





**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

సంగారెడ్డి పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పారిశుద్ధ సమస్యపై కలెక్టర్ పి. ప్రావీణ్య, ప్రధానోపాధ్యాయులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంగారెడ్డి బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో శానిటేషన్ సమస్య, ఎఫ్ఆర్ఎస్ సిస్టం సరిగా అమలు చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా పాఠశాలలో మూత్రశాలలు మరుగుదొడ్లను పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉండడం తో పాటు , పాఠశాలలో శానిటేషన్ సమస్య కలెక్టర్ దృష్టికి రావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని సస్పెన్షన్ చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ను ఆదేశించారు . పాఠశాలలో సానిటేషన్ సిబ్బందిని తొలగించి నూతన శానిటేషన్ సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తరగతి గదులను సందర్శించారు . ఎఫ్ఆర్ఎస్ సిస్టం పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణులు అయ్యేలా ఇప్పటి నుండే ఉపాధ్యాయులు, ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుకు ఉపాధ్యాయులు సిబ్బంది కృషి చేయాలని ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

# ప్రపంచ మానవాళి విముక్తికి సోషలిజమే మార్గం

## మహా విప్లవం స్ఫూర్తి మానవ సమాజ మార్పుకు సిపిఎం నాయకుడు అతిమేల మాణిక్



**కొండాపూర్ మేజర్ న్యూస్**

ప్రపంచ మానవాళి విముక్తికి సోషలిజమే ప్రత్యామ్నాయ మార్గమని, పెట్టుబడిదారీ విధానం సంక్షోభాల పుట్ట అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ అన్నారు. మండల కేంద్రంలో జరిగిన "అక్టోబర్ మహా విప్లవం %–% సోషలిజం ఆవశ్యకత" అంశంపై సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడిన ఆయన, 1917లో రష్యాలో జరిగిన అక్టోబర్ మహావిప్లవం ప్రపంచానికి దోపిడీ లేని సమసమాజం సాధ్యమని రుజువు చేసిందన్నారు. "శాంతి, భూమి, ఆహారం" అనే నినాదాలతో లెనిన్ సోషలిస్టు ప్రభుత్వాన్ని ఏర్పరచి రైతులకు భూమి పంపిణీ, కార్మిక నియంత్రణ చట్టబద్ధత, ఉచిత విద్య%–%ఆరోగ్యం, స్త్రీలకు సమాన హక్కులు కల్పించారని తెలిపారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం దేశానికి ఆదర్శమని, విద్యా, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని అన్నారు. ప్రపంచ ప్రజల చూపు ఎర్రజెండా వైపు మళ్లుతోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కే.రాజయ్య, జిల్లా నాయకులు అశోక్, మండల కమిటీ సభ్యులు బాబురావు, ప్రవీణ్, శివకుమార్, ప్రశాంత్, రాజు, రమేష్, శేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వందేమాతరం 150 స్మారకోత్సవము......

**పుల్కల్ మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని పుల్కల్ లో అంబేద్కర్ ముందర మెయిన్ రోడ్డుపై జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులతో కలిసి వివిధ శాఖల అధికారులు వందేమాతరం 150 వ స్మారకోత్సవంలో పాల్గొని గేయాన్ని పాడారు బంకిన్ చంద్ర చటర్జీ 1875 నవంబర్ 7న రచించిన సంస్కృత గీతం వందేమాతరం హైంసాహిత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రణ నినాదంగా ఉపయోగ పడింది స్వాతంత్రం వచ్చిన తర్వాత ఈ గేయాన్ని జాతీయ గేయంగా భారత ప్రభుత్వం స్వీకరించింది అని ఎంపీడీవో ఆనంద్ మేరీ అన్నారు విద్యార్థులతో కలిసి వందేమాతరం సామూహిక గేయాలాపన లో పాల్గొనడం ఆనందదాయకమని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ శివకుమార్, రెవెన్యూ సర్వేర్ ప్రభాకర్, తాసిల్దార్ సిబ్బంది, మండల జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, ఏపీవో సంతోష్, ఏ పీ ఎం చంద్రశేఖర్, హై స్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మల్లేశం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంక్రీట్ ట్యాంకర్ బోల్తా..రోడ్డుపై భారీగా రద్దీ...

**కాంక్రీట్ మిక్సర్ ట్రక్కు బోల్తా పడి డ్రైవర్ కు స్వల్ప గాయాలు...**




**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణ పరిధిలో శుక్రవారం టోల్గేట్ వద్ద కాంక్రీట్ ట్యాంకర్ లారీ అతివేగంతో వచ్చి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు..పోలీసుల వివరాల ప్రకారం... పార్టీ గ్రామం నుండి కాంక్రీట్ లోడుతో లింగంపల్లి వైపు వెళ్తుండగా ఘటన సంభవించింది. రోడ్డుపై దూసుకెళ్తున్న కాంక్రీట్ ట్యాంకర్ అకస్మాత్తుగా అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఘటన పాత టోల్గేట్ వద్ద పరిసర ప్రాంతంలో కలకలం ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగించింది. డ్రైవర్ కు స్వల్ప గాయాలు వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలింపు. భారీ క్రేన్ల సహాయంతో టాంకర్ ను దూరం చేయడానికి చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదానికి కారణం వేగమా లేక వాహనంలో సాంకేతిక లోపమా అని పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# క్షుద్ర పూజలపై విద్యార్థులకు అవగాహన సదస్సు......



**పుల్కల్ మేజర్ న్యూస్**

మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ యందు గురువారం రోజు క్షుద్ర పూజలకు సంబంధించిన ముగ్గులు వేయడం జరిగింది. దీనితో విద్యార్థులు గ్రామస్తులు ఎంతో భయాందోళనకు గురి అయ్యారు విషయం తెలుసుకున్న విద్యాశాఖ అధికారి శంకర్ పాఠశాలను తనిఖీ చేయడం జరిగింది క్షుద్ర పూజలపై విద్యార్థులకు ఉన్న అపోహలపై అవగాహన కల్పించారు విద్యార్థులు యధావిధిగా తరగతులకు హాజరయ్యే విధంగా వారికి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు దీనితో విద్యార్థులు యధావిధిగా తరగతులకు హాజరయ్యారు ప్రశాంత వాతావరణంలో పిల్లలు తరగతులకు హాజరు కావడానికి అభినందించారు అదేవిధంగా వందేమాతరం 150స్మారకోత్సవ సామూహిక గేయాలాపన చేయించడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ముదిమాణిక్యం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంజీర విద్యాలయం లో వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఘనంగా వేడుకలు

రామాయంపేట మేజర్ న్యూస్



స్థానిక మంజీరా విద్యాలయంలో శుక్రవారం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసినందుకు అన్ని సంస్థలలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగానే మంజీరా పాఠశాలకు కూడా స్థానిక ఎస్సై బాలరాజు అరవింద్ పోలీస్ సిబ్బంది అందరూ వచ్చి విద్యార్థిని విద్యార్థులతో కలిసి వందేమాతరాన్ని ఆలపించడం జరిగింది. ఆ తర్వాత ఈ కార్యక్రమంలో భాగంగా వాసవి మాట్లాడుతూ వందేమాతరం యొక్క అర్థాన్ని వివరించడం జరిగింది. వందేమాతర గీతం పుణ్యప్రదమైన గంగా యమునాది జీవనధులను కలిగిన దానవు మధురకల పరితపు మలయ పర్వతం నుంచి వీచే గాలుల చేత చందనాన్ని పొంది మా సేత తీర్చే వాత్సల్య పూర్వమైన తల్లి నీకు నేను నమస్కరిస్తున్నాను అమ్మ మా అందరికీ నుంచే భక్తిరూపాన్ని వినివి ప్రతి మందిరంలో నీ దివ్యదంలో మంగళ విగ్రహాన్ని ప్రతిష్టించుకుంటాం లక్ష్మీ అయినా విద్యా ప్రధాని అయిన సరస్వతి ఎంపికైన తల్లి నీకు అభివాదములు అనంతైశ్వర్య ప్రదాతవు అనంత సామాన్యురాలవి పుణ్యచల పూర్ణవు అన్నపూర్ణము అయిన మాతృమూర్తి నీకు వందనాలు శశశ్యామల సరళవర్తనవి మందస్మిత వధనార విందు సకలాభరణ పుస్తకం వందనాలు శత శాస్త్ర ప్రణామాలు అంటూ దాన్ని పూర్తి అర్థం వివరించడం జరిగింది. మొట్టమొదటిసారిగా వందేమాతరాన్ని 1876 లో బకిం చంద్ర చటర్జీ గారు ఆనందమఠ అనే గ్రంథంలో నుంచి తీసుకొని రాయడం జరిగింది %వా×% బాలరాజు గారు మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలకు ఇలాంటి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించాలని విద్యార్థినీ విద్యార్థులకు దేశభక్తి పెంపొందించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కరసా పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి పోలీస్ సిబ్బంది ఎస్సై బాలరాజు అరవిందు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మండల వ్యాప్తంగా వందేమాతరం గీతాలాపన..

రామాయంపేట మేజర్ న్యూస్



వందేమాతర గేయం బంకించంద్ర చటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు నిజాంపేట మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలలో శుక్రవారం వందేమాతర గీతాన్ని ఆలపించారు. భారతీయులందరూ ఒకటే అని ఐక్యతను చాటుతూ స్వతంత్రోద్యమ స్ఫూర్తిని రగలించిన వందేమాతర గీతం గొప్పదనాన్ని మరోసారి తెలియజేసేలా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా గీతాలాపన కు పిలుపునివ్వడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, ఎస్సై రాజేష్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మహేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ చారి,రవీందర్, వెంకటస్వామి,సుచరిత, గ్రామస్తులు చల్మేటి నరేందర్,సిద్ధరాంరెడ్డి, జాలపోచయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం..

రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్,ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ,షుగర్, థైరాయిడ్, మొదలగు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. వైద్య శిబిరంలో సుమారు 800 మంది వరకు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీలా గ్రూప్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో అయ్యప్ప స్వాముల మాల ధారణ..

రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాములు శుక్రవారం గురు స్వాములు రంజిత్ గౌడ్,జీడి యాదవ్,బాలయ్య,ల ఆధ్వర్యంలో అయ్యప్ప మాల ధరించారు. 45 రోజులపాటు అయ్యప్ప స్వామికి ధూప దీప నైవేద్యాలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించి అయ్యప్ప దీక్ష చేపడతామన్నారు. అనంతరం అయ్యప్ప ఇరుముడితో శబరిమలకు బయలుదేరుతామని తెలిపారు. ఆ అయ్యప్ప దయ గ్రామ ప్రజలపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పెద్దపైడి నవీన్ రెడ్డి,నాయిని వెంకటేశం, కన్నెస్వామి మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్, అయ్యప్ప స్వాములు నవీన్ గౌడ్, ప్రణయ్ గౌడ్, ధనంజయ, నరేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రఘు గౌడ్, మధు గౌడ్, గోపి గౌడ్, తదితరులు ఉన్నారు.

# వందేమాతరం గీతాలాపనలో పాల్గొన్న బిజెపి నాయకులు

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్



వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్ద శంకరంపేట లోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో. వందేమాతరం గీతాలాపన చేశారు..సంస్కార్ విద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వందేమాతరం గీతాలాపనలో పేట మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులతో పాటు సామూహికంగా కలిసి జాతీయ జెండాను చేత పట్టుకొని వందేమాతరం గీతాలాపన చేశారు.. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి నాయకులు.. కోణం విట్టల్.. పేట మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. బీజేవైఎం మండల అధ్యక్షుడు బొగుడాల కృష్ణ.. నాయకులు భూషణం సురేష్ అనిల్ సాయి రవికుమార్.. సంస్కార్ విద్యాలయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ గృహాల నిర్మాణం పై సమీక్ష

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్



పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఇందిరమ్మ గృహాల నిర్మాణంపై శుక్రవారం పేట ఎంపీడీవో కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో షాకీర్ అలీ సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఆయా గ్రామాలలో ఇందిరమ్మ గృహాలు మంజూరైన లబ్ధిదారులు ఇప్పటివరకు పనులు ప్రారంభం చేయకపోతే వారి యొక్క ఉత్తర్వులు రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా వెంటనే వారం రోజుల్లో లబ్ధిదారులు ఇందిరమ్మ గృహాల నిర్మాణ పనులు ప్రారంభించాలని లేనిపక్షంలో ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని వివరించారు.. ఈ విషయాలను పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాలలో ఇందిరమ్మ గృహాల లబ్దిదారులకు తెలియజేయాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జాకీర్ హుస్సేన్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు..

# కరెంటు అంతరాయం

రామాయంపేట మేజర్ న్యూస్

రామాయంపేట మండల పరిధిలోని ప్రగతి ధర్మారం సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు శనివారం ఉదయం11 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏడిఈ ఆదయ్య,సబ్ ఇంజనీర్ స్వామి,ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతి ధర్మారం 33/11కెవి సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

# గిరిజన రైతును వేధించిన ఆర్ఐ బదిలీ...

పాపన్నపేట మేజర్ న్యూస్:

ఇటీవల ఒక గిరిజన రైతును వేధింపులకు గురిచేసి పోలీస్ స్టేషన్ లో రాత్రి 9 గంటల వరకు కూర్చుండబెట్టిన ఆర్ఐని మెదక్ కలెక్టరేట్ కు బదిలీ చేస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ఒక భూమి పట్టా విషయమై కాళ్లకు చెప్పులు అరిగేలా తిరిగి, వేసారిన ఒక గిరిజన రైతును దుర్భాషలాడాడు అంటూ ఆర్ ఐ పోలీసులకు అప్పగించి రాత్రి తొమ్మిది వరకు ఉంచిన విషయం తెలిసిందే, అప్పట్లో ఈ విషయం సూర్య దిన పత్రికలో వైరల్ గా మారింది, ఈ విషయాన్ని గిరిజన సంఘాలు, దళిత సంఘాలు అప్పట్లో తీవ్రంగా ఖండిస్తూ, ఆర్ ఐ పై చర్య తీసుకోవాల్సిందిగా డిమాండ్ సైతం చేశారు, ఇందుక స్పందించిన అధికారులు ఆర్ఐని కలెక్టరేట్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇతడి స్థానంలో స్వామిని పాపన్నపేట ఆర్ఐ గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.